శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి

రఘునాథపల్లి: విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని ఎస్సై రఘుపతి అన్నారు. మండల కేంద్రంలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబురాలు జేవీవీ మండల కన్వీనర్ జ్యోతిశ్రీహరి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. నోడల్ అధికారి రఘునందన్‌రెడ్డి, జేవీవీ జిల్లా బాధ్యులు శోభన్‌రెడ్డి, హెచ్‌ఎం ఉపేంద్ర, ఆనంద్‌కుమార్, పుల్లారెడ్డి, జంపయ్య, సత్యనారాయణ, మధుసూదన్‌రెడ్డి, వేణుగోపాల్‌రావు, నర్సింగరావు, సమ్మయ్య, ప్రసూనారాణి పాల్గొన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.



రఘునాథపల్లి: మాట్లాడుతున్న ఎస్సై రఘుపతి



దేవరుప్పుల: ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

శాస్త్ర సాంకేతికంతోనే అభివృద్ధి

నర్మెట: శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతోనే జగతి ప్రగతిని సాధిస్తుందని, ఆ దిశగా విద్యార్థులు విద్యను కొనసాగించాలని హెచ్‌ఎం శామ్యూల్ ఆనంద్ తెలిపారు. సర్వశిక్షా అభియాన్ సహకారంతో జన విజ్ఞావేదిక ఆధ్వర్యంలో నర్మెట ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ పోటీల్లో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను కనబరిచి ఫిబ్రవరి 3న నిర్వహించే జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మండల వైద్యాధికారి స్టెల్లా, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

శాస్త్రీయ ఫలితాలు అందరికీ చేరాలి

తరిగొప్పుల: దేశంలో శాస్త్రీయ ఫలితాలు ప్రతీ ఒక్కరికి చేరాలని మండల నోడల్ అధికారి వాంకర్ రామచందర్ అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సర్వశిక్షా అభియాన్ సహకారంతో మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రవీందర్ మాట్లాడారు. సుంకరి హర్ష, అలేటి అకిల్, వంగ వెంకటేష్, చేవేళ్ల దివ్య, సుంకరి శ్రీజ, బత్తుల రవళి, భూక్య సోన జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఉపాధ్యాయులు మచ్చ చిరంజీవులు, కట్ల యాదగిరి, యూసఫ్ పాషా, కొండం రజని, నర్సయ్య పాల్గొన్నారు.

మూఢనమ్మకాలను పారద్రోలాలి

బచ్చన్నపేట: నేటి కంప్యూటర్ యుగంలో మూఢ నమ్మకాలను పారద్రోలాలని ఎస్సై కంకల సతీష్ అన్నారు. మండల కేంద్రంలో విద్యార్థులకు మండల స్థాయి చెకుముకి టాలెంట్ పరీక్షలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఆదర్శ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, రామకృష్ణా విద్యాలయం, సాల్వాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారని తెలిపారు. మండల కన్వీనర్ నర్సింహారావు, మండల నోడల్ అధికారి డీపీఎల్‌ఎన్ మూర్తి, జేవీవీ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు, ప్రిన్సిపాల్ అనుపమ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జనగామ రూరల్: ప్రస్తుత సమాజంలో మూఢ నమ్మకాలను పారద్రోలాలని ఎస్సై ఎం. శ్వేత అన్నారు. పట్టణ కేంద్రంలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి మండల స్థాయి టాలెంట్ టెస్ట్ పోటీలను జేవీవీ అధ్యక్షుడు కేఎల్ మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. మండల నోడల్ అధికారి రాజేందర్, జేవీవీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, ప్రిన్సిపాల్ బాల్‌రాజు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్: చెకుముకి టాలెంట్ పరీక్షలతో విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానం పెరుగుతుందని జనవిజ్ఞాన వేదిక జిల్లా పరిశీలకుడు మంగు జయప్రకాష్ పేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ కోరుకొప్పుల రాజు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షలను నిర్వహించి విజేతలకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. పల్లె రాజిరెడ్డి, హెచ్‌ఎం గణేష్‌రెడ్డి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

లింగాలఘణపురం: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టులో ఏడుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. మండలంలోని 12 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని 39 మంది విద్యార్థులు పాల్గొనగా టీఎస్ మోడల్ స్కూల్ నుంచి వి.యోగిని, బి.నాగరాజు, పి.రాంచంద్రన్, కళ్లెం పాఠశాల నుంచి బి.నవ్య, ఎస్‌పీఆర్ పాఠశాల నుంచి జి.చంద్రశేఖర్, ఎల్.సంజుత, ఎ.గాయత్రి ఎంపికయ్యారు. సర్పంచ్ విజయ్‌మనోహర్, జన విజ్ఞానవేదిక మండల కన్వీనర్ శ్రీనివాసాచారి, నోడల్ ఆఫీసర్ విష్ణుమూర్తి, హెడ్మాస్టర్ మల్లికార్జున్ పాల్గొన్నారు.

చెకుముకి టాలెంట్ టెస్ట్

చిల్పూరు: శాస్త్రీయ పురోగతి సాధించేందుకు చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించడం జరిగిందని మండల జేవీవీ కన్వీనర్ దాసి శ్రవణ్‌కుమార్ అన్నారు. చిన్నపెండ్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో హెచ్‌ఎం సంపత్ అధ్యక్షతన చెకుముకి పోటీలను నిర్వహించి విజేతలకు సర్టిఫికెట్లను అందజేశారు.

పాలకుర్తి టౌన్: పాలకుర్తి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల స్థాయిలో మండల స్థాయి చెకిముకి టాలెంట్ టెస్టు మండల కన్వీనర్ చిక్కుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల నోడల్ ఆఫీసర్ పోతుగంటి నర్సయ్య హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శోభారాణి, ఎంఎన్‌ఓ నర్సయ్య, టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు వీరమల్ల బాబయ్య, ప్రధాన కార్యదర్శి చిదిరాల రమేష్, కో–కన్వీనర్ తోట వెంకటేశ్వర్లు, గైడ్ టీచర్లు కొండయ్య పాల్గొన్నారు.

చెకుముకి పరీక్షల్లో 'ప్రశాంతి' విద్యార్థుల ప్రతిభ

దేవరుప్పుల: మండల కేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ విద్యార్థులు చెకుముకి పరీక్షల్లో ఇంగ్లిష్ మీడియం విభాగంలో ప్రథమ స్థానం పొంది జిల్లాస్థాయికి ఎంపికైనట్టు పాఠశాల కరస్పాండెంట్ టి.పాండు కృష్ణ తెలిపారు. జిల్లాస్థాయికి విద్యార్థులు పి.శ్రీశాంక్ (10వ తరగతి), కె.సిద్దార్థ(09వ తరగతి), టి.శివ చరణ్(08వ తరగతి) ఎంపిక కావడం పట్ల ప్రిన్సిపాల్ స్వప్న, వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్, ఉపాధ్యాయులు రవీందర్ తదితరులు అభినందించారు.

క్లుప్తంగా

ఏఐసీసీ సెక్రటరీని కలిసిన రామగల్ల



జనగామ: ఏఐసీసీ సెక్రటరీ, వరంగల్ లోక్‌సభ ఎన్నికల ఇన్‌చార్జ్ రోహిత్ చౌదరిని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు రామగల్ల పరమేశ్వర్ శనివారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ నుంచి టికెట్ ఇవ్వాలని కోరుతూ ఆయనకు పరమేశ్వర్ తన ప్రొఫైల్‌ను అందించారు.

సమస్యల పరిష్కారానికి పోరాటం



జనగామ రూరల్: జీవాల పెంపకందారుల సమస్యల పరిష్కారానికి గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం నిరంతర పోరాటం చేస్తున్నదని సంఘం జిల్లా అధ్యక్షుడు మోటె దేవేందర్, కార్యదర్శి సాదం రమేష్ పేర్కొన్నారు. సంఘం ఆధ్వర్యాన జిల్లా కేంద్రంలో శనివారం సీఐ ఎల్లబోయిన శ్రీనివాస్‌యాదవ్ చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఆవిష్కరించారు. నాయకులు వెంకటయ్య, బాలరాజు, చంద్రయ్య పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

కొడకండ్ల: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కేజీకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నె వెంకటమల్లయ్య డిమాండ్ చేశారు. శనివారం మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎస్సై బండి శ్రావణ్‌కుమార్, ఏఎస్సై కత్తి రమేష్‌తో కలిసి ఆవిష్కరించారు. శ్రీశైలం, ఎల్లగౌడ్, నర్మెట్ట శ్రీను, పర్శరాములు ఉన్నారు.

'ప్రభుత్వ భూముల ఆక్రమణ'

జఫర్‌గఢ్: ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్న సంబంధిత రెవెన్యూ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జువారి రమేష్ పేర్కొన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో మండలంలోని కోనాయిచలం గ్రామ శివారులో 161/సి/2లో ప్రభుత్వానికి సంబంధించిన 26 ఎకరాల 22 గుంటల భూమి ఉందన్నారు. ఇట్టి భూమిలో గతంలో సీపీఐ ఆధ్వర్యంలో ఎర్రజెండాలు పాతి గుడిసెలు వేయించి భూపోరాటం చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలో రియల్‌ఎస్టేట్ వ్యాపారులు పక్కన ఉన్న వరద కాల్వ మట్టిని తీసుకొచ్చి భూమిలో చిన్నచిన్న కుంటలను ఏర్పాటు చేసి ఆక్రమించుకుంటున్నారన్నారు. ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ భూమికి వెంటనే హద్దులు నిర్ణయించి అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అజ్మీరా శ్రీను, రాములు, రెడ్యా, యాకుబ్, రెడ్యా పాల్గొన్నారు.

గ్రామస్తుల సహకారంతోనే అభివృద్ధి



బచ్చన్నపేట: గ్రామస్తులు, వార్డు సభ్యుల సహకారంతోనే గ్రామాన్ని అభివృద్ధి చేశామని ఆలింపూర్ సర్పంచ్ నరెడ్ల బాల్‌రెడ్డి అన్నారు. శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పదవీ కాలం ముగుస్తుండగా ఆయనను శాలువాలతో ప్రజాప్రతినిధులు, సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా బాల్‌రెడ్డి మాట్లాడారు. ఎంపీటీసీ మసూద్, వార్డు సభ్యులు, కార్యదర్శి, కారోబార్ పాల్గొన్నారు.

గ్రామాల్లో వీధిలైట్లను ఏర్పాటు చేయాలి

గ్రామాల్లోని వీధుల్లో లైట్లను ఏర్పాటు చేయాలని ఆలింపూర్ సర్పంచ్ బాల్‌రెడ్డి అన్నారు. గ్రామంలోని ముదిరాజ్ కాలనీలో జెడ్పీ చైర్ పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి నిధులు రూ.1.25 లక్షలతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ఎంపీటీసీ ఎండీ. మసూద్‌తో కలిసి బాల్‌రెడ్డి ప్రారంభించారు. ఉప సర్పంచ్ పర్వతం కవిత పాల్గొన్నారు.

రాష్ట్ర గణిత ప్రతిభా పరీక్షకు అనూష ఎంపిక



దేవరుప్పుల: పెద్దమడూరు హైస్కూల్‌కు చెందిన గజ్జెల అనూష రాష్ట్ర గణిత ప్రతిభా పరీక్షకు ఎంపికైనట్టు హెచ్‌ఎం సుచిత్ర ఆనంద్ తెలిపారు. ఇటీవల తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి పోటీల్లో ప్రథమ స్థానం పొందిన అనూష.. శుక్రవారం జనగామలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫోరం మండల అధ్యక్షుడు బెహరా రవికాంత్, ఉపాధ్యాయులు ప్రవీణ్, తిరుమలదేవి, శ్యామలదేవి, రాజేందర్, భద్రయ్య, వాణిశ్రీ ఆమెను అభినందించారు.

క్రికెట్ ట్రోఫీ అందుకున్న ఏకశిల డిగ్రీ కళాశాల విద్యార్థులు



జనగామ రూరల్: స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని ఏబీవీపీ జనగామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యువజన క్రికెట్ టోర్నమెంట్‌లో ఏకశిల డిగ్రీ కళాశాల విద్యార్థులు ట్రోఫీని అందుకున్నారు. ఈ ట్రోఫీని పీఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్యాంసుందర్ చేతుల మీదుగా క్రీడాకారులకు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ తోట హృతిక్‌సాయి, కార్తీక్, వంశీ, నితీష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ కమిటీ ఎన్నిక



జనగామ రూరల్: పట్టణంలోని 7వ వార్డులో కాంగ్రెస్ నూతన కమిటీని శనివారం ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆరేళ్ల విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఇలియాజ్, కార్యదర్శి సయ్యద్ అజారుద్దీన్, ఉపాధ్యక్షులుగా దాస సత్యనారాయణ, సయ్యద్ అజారుద్దీన్, కాంగ్రెస్ యువజన అధ్యక్షుడిగా రంప రాహుల్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ మన్నన్, ఉపాధ్యక్షులుగా దాస వెంకటేష్, నజీర్, మహిళా కమిటీ అధ్యక్షురాలుగా షహనాబేగం, ప్రధాన కార్యదర్శిగా దాస భారతలక్ష్మి, ఉపాధ్యక్షురాలుగా భాషబోయిన కల్పన, కార్యదర్శి మారబోయిన సుజాత, పర్వీన్ సుల్తానాలను ఎన్నుకున్నారు.

పార్టీ బలోపేతానికి కృషి

నర్మెట: రానున్న స్థానిక సంస్థల, ఎమ్మెల్సీల, పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని మల్కపేట, హన్మంతాపూర్, బొమ్మకూర్‌లలో శనివారం గ్రామ శాఖల కమిటీల ఏర్పాటు సందర్భంగా మాజీ జెడ్పీటీసీ గాదెమోహన్ రెడ్డి, కొమురవెళ్లి దేవస్థాన కమిటి మాజీ చైర్మన్ గొల్లపల్లి కుమారస్వామితో కలసి ఆయన మాట్లాడారు. మల్కపేట గ్రామ శాఖ అధ్యక్షుడిగా లకావత్ లాలూ, యూత్ అధ్యక్షుడిగా బానోత్ తిరుపతి నాయక్, మహిళా అధ్యక్షురాలిగా తేజావత్ విజయ, హన్మంతాపురం అధ్యక్షుడిగా కాల్వ అశోక్, యూత్ అధ్యక్షుడిగా మొగిలి ప్రవీణ్, మహిళా అధ్యక్షురాలిగా ఎదునూరి కనకలక్ష్మి, బొమ్మకూర్ అధ్యక్షుడిగా పుప్పాల సత్యనారాయణ, యూత్ అధ్యక్షుడిగా ఆంగోత్ శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలిగా ఆంగోత్ సుజాతలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భూక్య జయరాం, బీసీసెల్ రాష్ట్ర కార్యదర్శి ఫరీదుల యాదయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ కూకట్ల చంద్రమౌళి, ఉపసర్పంచ్ బాల్ సింగ్, బైరగోని అంజయ్య, శంక్ర్ నాయక్, వలబోజు శ్రీనివాస్, ముద్దం గట్టయ్య , మండల మహిళా అధ్యక్షురాలు మార్క చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



బొమ్మకూర్ గ్రామ కమిటీ

'గత ప్రభుత్వం జీపీలకు నిధులు ఇవ్వలేదు'

స్టేషన్‌ఘన్‌పూర్: గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులు అందించలేదని బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన తాటికొండ సర్పంచ్ చల్లా ఉమాసుధీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని తాటికొండ జీపీ కార్యాలయంలో శనివారం గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ సర్పంచ్‌లు సొంత ఖర్చులతో గ్రామాల్లో పంచాయతీ భవనాలు, శ్మశానవాటికలు, క్రీడాప్రాంగణాల నిర్మాణాలు తదితర పనులు చేపట్టామని, పలు గ్రామాల్లో సర్పంచ్‌లు అప్పులు చేసి పనులు చేశారన్నారు. పెండింగ్ బిల్లులు రాక సర్పంచ్‌లు ఆందోళన చెందుతున్నారని, కేవలం తాటికొండ గ్రామంలోనే రూ.40 లక్షల నిధులు విడుదల చేయలేదన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ విధానాలతో సర్పంచ్‌లకు తిప్పలు తప్పలేదని, ప్రస్తుత నూతన ప్రభుత్వమైనా సర్పంచ్‌ల సమస్యల్ని పట్టించుకుని పెండింగ్ నిధులు విడుదల చేయాలని ఆమె కోరారు. ఈనెల 30న గ్రామ పంచాయతీ సిబ్బందికి సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, ఉపసర్పంచ్ మారపాక రాములు, కార్యదర్శి శేఖర్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సర్పంచ్ ఉమాసుధీర్‌రెడ్డి

అంబటి శ్రీనివాస్‌కు అభినందనలు



పాలకుర్తి టౌన్: స్థానిక పోలీస్‌స్టేషన్‌కు చెందిన హెడ్‌కానిస్టేబుల్ అంబటి శ్రీనివాస్‌కు గణతంత్ర దినోత్సవం సందర్భంగా వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా మెడల్ అందజేశారు. శనివారం శ్రీనివాస్‌ను స్థానికులు, బంధుమిత్రులు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ అవార్డుతో బాధ్యత మరింత పెరిగిందని ఆయన పేర్కొన్నారు.

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి



దేవరుప్పుల: మండల పరిషత్ నిధులతో ప్రజాప్రతినిధులు చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని జెడ్పీ సీఈఓ అనిల్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక కార్యాలయంలో పనులకు సంబంధించిన రికార్డులను ఆయన పరిశీలించి మాట్లాడారు. త్వరలో ఎన్నికల కోడ్ రానున్నందున నిర్దేశిత పనులు సత్వరమే పూర్తి చేయాలని, చేపట్టని పనులు ఉంటే నిబంధనల మేరకు కొనసాగేలా మండల అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అనంతరం సీఈఓను అధికారుల బృందం సత్కరించింది. కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమామహేశ్వర్ ఎంపీఓ టి.సురేష్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ మల్లీశ్వర్, సూపరింటెండెంట్ రవీందర్, కార్యాలయ సిబ్బంది యాదగిరి, సోమయ్య పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలతో ముందుకు సాగాలి

జఫర్‌గఢ్: చిన్నతనం నుంచే విద్యార్థులు బీఆర్ అంబేడ్కర్ ఆశయాలతో ముందుకు సాగాలని కడియం ఫౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. కడియం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని తీగారం పాఠశాలలో 100 మంది విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు శనివారం ఆమె అందజేసి మాట్లాడారు. సర్పంచ్ గోనె జైపాల్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు గోనె సంధ్యారాణి, విద్యా కమిటీ చైర్మన్ నాగరాజు, పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు మహేందర్, రాధాలక్ష్మి ఉన్నారు.



నోట్‌బుక్స్ అందుకున్న విద్యార్థులతో కావ్య

కోడి పిల్లల పంపిణీ

తరిగొప్పుల: లోడీ సాంఘిక సేవాసంస్థ ఆధ్వర్యంలో మానోస్ యూనిదాస్ సహకారంతో సంస్థ డైరెక్టర్ ఫాదర్ సింగారెడ్డి ఇన్నారెడ్డి ఆదేశానుసారం మండల పరిధిలోని పలు గ్రామాల రైతులకు శనివారం కోడి పిల్లలను పంపిణీ చేశారు. ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బాలశౌరి మాట్లాడుతూ కోడి పిల్లలు పెంచుకోవడానికి చిన్న కంచె ఏర్పాటు చేసి వాటికి దానాగా తౌడు, మక్కలు, పచ్చజొన్నలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోడం సత్యనారాయణ. సిబ్బంది కనకం రవీందర్, భూక్య బిచ్చ, తిరుమల, రమేష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.



కోడి పిల్లలను అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

'పది'లో మెరుగైన ఫలితాలు సాధించాలి



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఏఎంఓ

జఫర్‌గఢ్: టెన్త్‌లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని ఏఎంఓ శ్రీనివాస్ కోరారు. మండలంలోని కూనూర్, కస్తూర్బా తదితర ఉన్నత పాఠశాలలను ఏఎంఓ శ్రీనివాస్ శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లోని విద్యార్థుల విద్యా ప్రగతిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు ఇప్పటి నుంచే పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారు. ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు పాటుపడాలన్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎండీ పర్వేజ్, సిహెచ్ స్వప్న, సీఆర్‌పీ పుట్ట స్వామి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత మెగా వైద్యశిబిరం

జనగామ: పట్టణంలోని స్వర్ణకళామందిర్ ఎదురుగా ఉన్న శిశురక్ష పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యాన రేపు (సోమవారం) ఉచిత మెగా పిల్లల వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ చాపల కనకరాజు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆస్పత్రిలో పిల్లలకు సంబంధించి ఉచిత వైద్యపరీక్షలు చేయడం జరుగుతుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



దేవేందర్
అధ్యక్షుడు

తరిగొప్పుల: మండలంలోని బొత్తలపర్రె గ్రామంలో మండల కోఆర్డినేటర్ వగలబోయిన యాదగిరి ఆధ్వర్యంలో శనివారం గ్రామ, యూత్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ముండావర్ దేవేందర్, ఉపాధ్యక్షుడిగా భూక్య లక్‌పతి ,కార్యదర్శిగా భూక్య రాజు, కోశాధికార్శులుగా భూక్య మహేందర్, వాంకుడోత్ రాజు, గౌరవ అధ్యక్షుడిగా ముండావర్ కుమారస్వామి యూత్ కమిటీ అధ్యక్షుడిగా భూక్య రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా నునుగొప్పుల మహేష్, కార్యదర్శిగా భూక్య రాజేంద్రప్రసాద్, కోశాధికారిగా మూడికె చందర్, సోషల్ మీడియా కన్వీనర్‌గా ముండావర్ తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

బచ్చన్నపేట: గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న వారందరూ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నల్లగొని బాలకిషన్‌గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. గతంలో ఓటు హక్కు కలిగిన వారు సైతం ఓటరుగా నమోదుచేసుకోవాలన్నారు. పట్టభద్రుల ఓటరు నమోదుకు ఫిబ్రవరి 6 చివరి తేదీ అని చెప్పారు.

కోతులు, కుక్కల బెడదను నివారించాలి

జఫర్‌గఢ్: గ్రామాల్లో కోతులు, కుక్కల బెడద లేకుండా నివారించాలని బీజేపీ నాయకులు, కార్యకర్తలు కోరారు. ఈ మేరకు బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ ఆంజనేయులుకు శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోరుకొప్పుల నగేష్‌గౌడ్, నాయకులు సింగారపు రమేష్, కత్తి సందీప్, నల్లతీగల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

చుక్కా రామయ్యకు పరామర్శ

పాలకుర్తి: అనారోగ్యంతో బాధపడుతున్న ప్రముఖ విద్యావేత్త, మాజీ ఎమ్మెల్సీ చుక్కా రామయ్యను టీపీసీసీ మాజీ సభ్యుడు గంగు కృష్ణమూర్తి హైదరాబాద్‌లో శనివారం పరామర్శించారు.

పాఠశాలకు ఫర్నిచర్ బహూకరణ



పాలకుర్తి: మండలంలోని ఎల్లరాయని తొర్రూరు గ్రామంలోని పాఠశాలకు అవసరమైన ఫర్నిచర్‌ను స్థానిక ప్రజా ప్రతినిధులు శనివారం బహూకరించారు. సర్పంచ్ మల్లారెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు కౌసల్య, నర్సింహులు–పంకజ దంపతులు ఫర్నీచర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆలయ నిర్మాణ శంకుస్థాపనకు ఆహ్వానం

కొడకండ్ల: మండలకేంద్రంలో ఫిబ్రవరి 14న నిర్వహించే శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి హాజరు కావాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డిని అయ్యప్ప సేవా సమితి సభ్యులు శనివారం కలిసి ఆహ్వానించారు.

గోదావరి జలాలను విడుదల చేయాలి

బచ్చన్నపేట: వర్షాలు తక్కువగా కురిసినందున అన్నదాతల సౌకర్యార్థం గోదావరి జలాలను విడుదల చేసి చెరువులు, కుంటలను నింపాలని బీఆర్‌ఎస్ కొన్నె గ్రామ అధ్యక్షుడు కొప్పురపు సిద్దారెడ్డి కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ వర్షాలు తక్కువగా కురియడంతో చెరువులు, కుంటల్లో నీరు తగ్గుతుందని, ఇలాగే కొద్దిరోజులు అయితే నాటు వేసిన వరి పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. అధికారులు చొరవ తీసుకొని గోదావరి జలాలను విడదల చేయాలని కోరారు.

సంక్షిప్త సమాచారం

కొనసాగుతున్న శ్రమదానం

చిల్పూరు: రాజవరం గ్రామంలోని కాకతీయుల కాలంలో నిర్మించిన త్రికూటాలయం ఆవరణలో రెండో రోజు శనివారం బజరంగ్‌దళ్, విశ్వహిందూపరిషత్ సభ్యులు పిచ్చిమొక్కలను తొలిగించి శుభ్రం చేశారు. సదానందచారి, వేణు, రమేష్ ఉన్నారు.

'తొలిపొద్దు పుస్తకం' పురస్కారానికి ఎంపిక



బచ్చన్నపేట: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు మీసాల సుధాకర్ సంపాదకత్వంలో విద్యార్థులు రాసిన కవితల సంకలనం తొలిపొద్దు పుస్తకం చింతోజు బ్రహ్మయ్యబాలమణి బాల ప్రతిభ పురస్కారం –2023కి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కర్ల కృష్ణవేణి తెలిపారు. శనివారం పాఠశాల ఆవరణలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సంస్థ కార్యదర్శి గరిపెల్లి అశోక్ ప్రశంసపత్రంతో పాటు రూ. వెయ్యి పారితోషికాన్ని కూడా అందించారని చెప్పారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు.

స్పోర్ట్స్ దుస్తుల అందజేత



జఫర్‌గఢ్: మండలంలోని కూనూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు డాక్టర్ లలిత్‌మోహన్ కుటుంబ సభ్యులు రూ.40 వేల విలువైన స్పోర్ట్స్ దుస్తులను శనివారం అందజేశారు. ఏఎంఓ శ్రీనివాస్, మండల నోడల్ ఆఫీసర్ ఎండీ పర్వేజ్, హెచ్‌ఎం సురేందర్‌రెడ్డి, టీచర్లు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

బచ్చన్నపేట: బండనాగారం గ్రామంలో దుర్గామాత ఆలయ నిర్మాణనికి దాతలు విరాళాలు అందించినట్లు ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు శివరాత్రి రాజనర్సు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన మామిండ్ల ఆంజనేయులు, ఎర్రోజు కవితచిన్నాలు రూ.11,116, ఆరేళ్ల మంకయ్య, చల్ల ప్రణీత రూ.10వేల విరాళం అందజేసినట్లు చెప్పారు. ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించాలని ఆయన కోరారు. సవాదు మల్లారెడ్డి, జంగిలి ఆంజనేయులు, ఇజ్జగిరి రాములు, రాపెల్లి చెక్రపాణి, చంద్రారెడ్డి, సత్తయ్య, గౌరారం కనుకయ్య పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగంపై అవగాహన అవసరం

దేవరుప్పుల: విద్యుత్ వినియోగంపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని ఎన్పీడీసీఎల్ జిల్లా రిసోర్స్ పర్సన్ భూక్య లాలునాయక్ అన్నారు. శుక్రవారం కామారెడ్డిగూడెం హైస్కూల్‌లో 'నోబ్యాగ్ డే'ను పురస్కరించుకొని ఎన్పీడీసీఎల్ జిల్లా ఎస్‌ఈ తంగేళ్లపల్లి వేణుమాధవ్ సౌజన్యంతో విద్యుత్ వినియోగం, ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇన్‌చార్జ్ హెచ్‌ఎం లక్ష్మణ్‌జీ, లైన్‌మన్ శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు రజనీదేవి, నిహారిక, చంద్రకళ, కృష్ణ, హరి పాల్గొన్నారు.

రైతులకు 'బయోచార్' ఒక సొల్యూషన్

రఘునాథపల్లి: ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు.. భూమికి.. ఆహార భద్రతకు, పర్యావరణ మార్పులకు 'బయోచార్' ఒక సొల్యూషన్‌గా చెప్పవచ్చని ఐఎస్‌టీఎల్–35 చంద్రశేఖర్, అబ్బయ్య, బీసీఐ ఫార్మర్ నరేష్ అన్నారు. కంచనపల్లిలో శనివారం దేశ్‌పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'బయోచార్'పై క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించారు.

గ్రామాలకు హైమాస్ట్ లైట్లు

బచ్చన్నపేట: గ్రామాల్లో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడానికి నిధులు మంజూరు చేసినట్లు జెడ్పీ చైర్ పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధి పడమటికేశ్వాపూర్, లింగంపల్లి, పోచన్నపేట, కేసిరెడ్డిపల్లి గ్రామాలకు రూ.1.25 లక్షల చొప్పున మొత్తం రూ.6 లక్షలు కేటాయించినట్లు వివరించారు.

ప్రొఫెసర్ కోదండరాంను కలిసిన రఘు

పాలకుర్తి: తెలంగాణ ఉద్యమ నాయకుడు, ఎమ్మెల్సీగా ఎన్నికైన ప్రొఫెసర్ కోదండరాంను టీపీసీసీ సాంస్కృతిక సేవా విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చక్రాల రఘు హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కోదండరాంకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నత స్థానం కల్పించినందున సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలి



లింగాలఘణపురం: ప్రతి ఒక్కరూ నిత్యజీవితంతో ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు పవన్‌శర్మ, ఎ.ఉపేందర్ అన్నారు. మండలంలోని చిక్కులోనిగూడెం పాఠశాలలో విద్యార్థులకు ప్లాస్టిక్ రహిత స్టీల్ వాటర్ బాటిల్‌ను ఉచితంగా అందజేశారు. సర్పంచ్ బోళ్ల సత్యనారాయణ, ఉపసర్పంచ్ రమేష్, మార్పు శ్రీనివాసురెడ్డి, కార్యదర్శి ప్రవళిక, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఆర్థికసాయం

దేవరుప్పుల: మండల కేంద్రంలోని బోడబండ తండాకు చెందిన భూక్య మల్లేష్ తండ్రి సంగుడు ఇటీవల మృతి చెందాడు. కాగా, బాల్యమిత్రులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి శనివారం ఆర్థిక సాయం అందజేశారు.

సన్మానం



నర్మెట: గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య చేతుల మీదుగా నర్మెట ఎంపీడీఓ ఎండీ ఖాజామొయినుద్దీన్ ఉత్తమ ఎంపీడీఓగా అవార్డు అందుకున్నారు. కాగా, కార్యాలయ సిబ్బంది శనివారం ఎంపీడీఓను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఏపీఓ బిరుకూరి రమాదేవి, ఎంపీఓ అరవింద్ చౌదరి సిబ్బంది అనురాధ, వంశి ఉన్నారు.